తేరుకుని "నిజం చెబితే జయచంద్ర నిన్ను చంపు తాడా" అడిగింది ఉద్వేగంగా "అంటే... ఇందులోమా జయచంద్రకి భాగముందా"

ఆమె నిశ్చేష్టత నుంచి ఇంకా తేరుకోలేదు.

కాని వీరయ్య అప్పటికే సొమ్మసిల్లిపోయాడు.

"జ...య...చం...ద్ర"

ఎక్కడో మానుతున్న నిన్నటి గాయాన్ని ఇక్కడ వీరయ్య మొన్న కథతో రేపి రెచ్చగొట్టాడు. ఆమె కళ్ళిప్పుడు వర్షించడం లేదు. కాని. కసిగా ఎరుపును పుంజుకున్నాయి- మరో మానని గాయానికి సంకేతాల్లా.

** ** **

సుమారు రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో వినీల ఇంటికెళ్ళిన శశాంక తలుపు తాళం వేసి వుండ డంతో ఓ పది నిమిషాలదాకా వెయిట్ చేసాడు.

ఒకవేళ కారిడార్‌లో పగిలి వున్న కిటికీ అద్దాల్ని చూసినా అనుమానించేవాడేమో కాని చీకటి మూలంగా గమనించక సరాసరి ఇంటికి వచ్చేసాడు.

రాగానే ముందు ఫోన్ రిసీవరు అందుకున్నాడు.

రిలాక్సింగ్‌గా సోఫాలో కూర్చుని ఒక్కో నంబరూ డయల్ చేశాడు.

"హలో" అవతలి వేపు నించి వినిపించింది.

"నాకు జయచంద్ర కావాలి"

"ఎవర్నువ్వు?"

"శశాంక"

కొన్ని క్షణాల పాటు నిశ్శబ్దం.

"స్పీకింగ్" అక్కడ జయచంద్ర ఉద్వేగాన్ని ఎంతో నిగ్రహించుకుంటూ మాటాడుతున్నదీ శశాంకకి తెలీదు "గూడ్... బలంగా దెబ్బ తీసావు"

"ఇంకా ఎక్కడ...ఇది ప్రారంభం మాత్రమే"

"ఎవర్ని ఢీకోవాలని ప్రయత్నిస్తున్నావో తెలుసా... ఒక చీకటి సామ్రాజ్యాన్ని పరిపాలిస్తున్న తిరుగులేని చక్ర వర్తిని నేను"

"ఈ రోజుతో నీ దశ తిరిగిందిగా"

"అంటే నీకు మూడిందీ అని అర్థం"

"మొండివాడ్ని. కాబట్టే రాజుకన్నా బలవంతుడ్ని"

"రోజులు లెక్క పెట్టుకుంటూ గడుపు"

"మిస్టర్ జయచంద్రా" శశాంక కంఠంలో చెక్కు చెదరని నిశ్చలత..."లెక్క పెట్టి కూడికలు చేయాల్సింది నీవా లాభాన్ని ఆశించేవాడు. నాలా ఏ నష్టానికైనా సిద్ధపడినవాడికి నిన్నా-ఈ రోజు - రేపూ...అన్నీ ఒక్కటే"

"అంటే ముందే ప్రిపేరయ్యావన్నమాట"

"ప్రిపేరయ్యాను కాబట్టే ముందు సాధ్యమైనంతగా నిన్ను చావుదెబ్బ తియ్యాలనుకున్నది. చూడు జయ చంద్రా... బ్రతికాలి...బ్రతుకుతూ క్షణంక్షణం పెరిగి పోవాలీ అనుకునే నీలాంటివాడికి బ్రతుకు తీపి తప్ప- నన్ను నీ బెదిరింపు లేమీ చెయ్యలేవు. చెప్పు...నా భార్యని ఎందుకు చంపించావు" శశాంక కంఠం క్రమంగా కఠినంగా మారిపోయింది. "ఏం తప్పు చేసిందని...నీ ప్రపంచంతో ఏ సంబంధమూ లేని నా భార్య మీద ఎందుకలా కక్ష తీర్చుకున్నావు"

జయచంద్ర లాంటి ఓ మాఫియా లీడర్ మాట్లా డుతూ కూడా ఆలోచిస్తాడని, ఆలోచిస్తూనే అనుకున్నది ఆచరణలో పెడతాడని వూహించని శశాంక అప్పటికే ఓ గేంగు తన ఇంటిని చుట్టూ ముట్టిందని తెలుసుకోలేక పోయాడు.

ఆవలి వేపు నుంచి 'క్లిక్'మన్న చప్పుడు...

ఆ చప్పుడ్ని అధిగమిస్తూ అతడి సమీపం నుంచి ఓ తూటా దూసుకుపోయింది.

మరుక్షణం కిటికీ అద్దం పగిలింది.

అంతే! ప్రమాదాన్ని పసిగట్టిన శశాంక నేలపైకి దొర్లాడు.

రెండు నిమిషాల పాటు ఆ భవంతి తుపాకీ మోతతో దద్దరిల్లింది.

మెరుపు వేగంతో తనను తాను రక్షించుకుంటున్న శశాంక మరో నిమిషం ఆలస్యమైతే ఏమయ్యేవాడో.

అప్పటికే అవినాశ్ తన సిబ్బందితో అక్కడకు వచ్చాడు. వచ్చింది అక్కడ జరుగుతున్న పోరాటం గురించి తెలిసి కాదు.

నిన్నటి నుంచే తప్పించుకుంటున్న శశాంకని అవ సరమైతే కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించాలని-ఓ కాని స్టేబుల్‌ని మఫ్టీలో ఆ ఇంటి సమీపంలో కాపు వేయిం చాడు. అతడే శశాంక రాక గురించి ఫోన్ చేసి తెలియ పరిచింది.

పోలీసుల్ని చూసి గేంగ్ మొత్తం పారిపోయినా దొరికింది ఒకే ఒక వ్యక్తి. అతడి పేరు సాగర్. కుమార్ దాదా అనుచరుడు...కృప హత్యలో దాదాని అను సరించి వెళ్ళినవాడు కూడా.

సర్కార్, కుమార్ దాదాలు తప్పించుకు వచ్చి ఈ విషయం చెప్పగానే జయచంద్ర మామూలుగా తీసుకో లేదు.

కొద్దిగా జంకాడు.

అసలు అలాంటి చిన్న విషయాలలో ఏనాడూ శ్రద్ధ చూపించని జయచంద్ర ఇప్పటికే చాలా ఆందోళనలో మునిగి వుండడంతో "బాస్టర్డ్స్" అరిచాడు సర్కార్‌ని చూస్తూ.

**SWOT** ఎనాల్సిస్ మొదలైంది జయచంద్ర మెదడులో.

**O**-ఆపర్చ్యూనిటీ అవినాశ్‌దైంది

**T**-థ్రెట్ మొదలు కాబోతూంది

**W**-వీక్‌నెస్ తనది కాబట్టి అది అవినాశ్‌కి తెలిసి పోతుంది.

**S**- స్ట్రెంగ్త్ చూపాల్సిన మరో ముఖ్యమైన సమయం వచ్చింది.

మూడక్షరాలు అటువేపు అనుకూలంగా వుంటే, తనకు మిగిలింది ఒకే ఒక్క అస్త్రం **'S'** స్ట్రెంగ్త్.

జయచంద్ర సాగర్ అనబడే ఒక వ్యక్తి గురించి అంతలా కంగారుపడటానికి కారణం-

కృప హత్యకు కారణం సాగర్‌కి తెలుసు...

గేంగులో అందరికన్నా పిరికివాడైన సాగర్ నుంచి అవినాశ్ ఆ వాస్తవం తెలుసుకుంటే తన భవంతిలో

# అమ్మా! కథ చెప్పవూ!

"మా చిట్టివి కదూ! రా అమ్మా! తొందరగా వచ్చి అన్నం తిని వెళ్ళు, రా తల్లీ రావే! నువ్వు మంచిదానివట, చక్కగా బువ్వ తింటావట!"

తన చిన్నారి చిట్టిని అన్నం తినిపించడానికి ఆ మాతృ హృదయం ఆరాటంతో ప్రేమతో పల్కిన పల్కులు.

"నా కాకలిగా లేదమ్మా!" చిట్టి జవాబు. మూడో క్లాసు చదువుతున్న చిట్టి తెలివి తేటల్లో అమోఘం. అమ్మకి గారాల కూచి.

"కథ చెబుతా అన్నం తింటావా" తన కూతుర్ని ఏ విధంగా నైనా అన్నం తినిపించాలని తల్లి తాపత్రయం.

గిన్నెలో కలిపిన పెరుగన్నం తీసుకుని చిట్టి దగ్గరకు వచ్చి కథ మొదలెట్టిందా మమతాను రాగ మాతృమూర్తి.

"అనగా అనగా ఒక కాకి. ఆ కాకి నోట్లో ఒక రొట్టె ముక్క వుంది."

"ఛీ! ఈ డొక్కు కథ నా కొద్దు" అలాంటి పాతకథలు వినడం చిట్టికి చికాకుగా వుంది.

"సరే! ఇంకో కథ చెబుతా విను" అంటూ మరో ముద్ద పెట్టిందా తల్లి.

"అనగా అనగా ఒక రాజ్యం. ఆ రాజ్యంలో ఒక రాజ

కుమారుడు. ఒక రోజు రాకుమారుడు..."

"ఆపవమ్మా! బోర్, బోర్, ఈ రాకుమారుల కథలన్నీ ఉత్త బోర్....." మూతి మూడు వంకరలు తిప్పుతూ అన్నది చిట్టి.

"మరేం కథలు కావాలే నీకు. నా కొచ్చిన కథలే ఇవి. అన్నది తల్లి.

"నాకు ఎన్.టి.ఆర్. కథ కావాలి. ఆరు కోట్ల ఆంధ్రులకు అన్న ఎలా అయ్యాడు రామారావు. ఆ కథ చెప్పు. మా బళ్ళో అందరూ ఎన్.టి.ఆర్. గురించే చెప్పు కుంటున్నారు. నాకు ఆ కథ చెప్పమ్మా!" ఆత్రంగా అడిగింది చిట్టి.

ఆ "అంటూ ఆశ్చర్య పోయిందా తల్లి.

పాతకథలు బోర్ అంటున్న తన చిన్నారి చిట్టి మూడవ తరగతి చదివే ఈ పిల్లకు నేటి రాజకీయ కథలు కావాల్సి వచ్చినందుకు ఆ ఆశ్చర్యం.

- కొనకళ్ళ రామారావు